# రామనామ స్మరణతో శ్రీరామనవమి వార్షికోత్సవ వేడుకలకు శ్రీకారం



**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 26**

మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో పుణ్యక్షేత్రమైన కోదండ రామస్వామి దేవస్థానం నందు మేళ తాళాలతో వేద పండితుల మంత్రోచ్ఛరణాలతో శ్రీరామనవమి వార్షికోత్సవ వేడుకలు గురువారం ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని నిర్వహిస్తున్న వార్షిక కళ్యాణ మహోత్సవాల ఆరంభ వేళ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు వేద పండితుల మంత్రోచ్చారణలు, గంటానాదాలు, ధూపదీపాల నైవేద్యాలతో స్వామివార్లకు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి, కలశ ప్రతిష్టతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య ప్రాసన, నవగ్రహ పూజలు విశిష్టంగా నిర్వహించారు. అంకురార్పణ పూజలతో ఈ మహోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి అనంతరం జరిగిన సుప్రభాత సేవ నాదస్వర కచేరి నిర్వహించారు ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని, ఈ వార్షికోత్సవ వేడుకలకు భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం



# ఘోర రోడ్డు ప్రమాదం..

# 13 మంది సజీవ దహనం

- ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు - టిప్పర్ ఢీ
- బస్సు,టిప్పర్ పూర్తిగా దగ్ధం
- 13 మంది సజీవ దహనం, ఒకరు ఆసుపత్రిలో మృతి
- ప్రమాద సమయంలో బస్సులో 43 మంది ప్రయాణికులు
- స్టీరింగ్ లాక్ పడిపోవడంతో ప్రమాదం జరిగిందన్న డ్రైవర్
- ప్రమాదంపై ప్రధాని, సీఎం చంద్రబాబు, మంత్రులు దిగ్భ్రాంతి
- సంఘటన స్థలాన్ని పరిశీలించి సహాయక చర్యల్లో పాల్గొన్న ఎస్పీ హర్షవర్ధన్ రాజు
- ప్రమాదకట్టిన పై దర్యాప్తు వేగవంతం

**మార్కాపురం పెన్ పవర్ మార్చి 26**

మార్కాపురం మండలం రాయవరం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం గురువారం చోటుచేసుకుంది. తెల్లవారుజామున ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, కంకర లోడుతో వెళ్తున్న టిప్పర్ ఎదురెదురుగా ఢీకొని 13 మంది సజీవ దహనం కాగా ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందారు. మరో 20 మందికి తీవ్రగాయాలు అయ్యాయి. వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో పెట్రోల్ ట్యాంక్ పగిలి మంటలు చెలరేగడంతో అగ్నిప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో రెండు వాహనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి.ప్రమాదంలో 13 మంది తీవ్రంగా గాయపడగా, మరో 15 మందికి స్వల్ప గాయాలు అయ్యాయి. ఢీకొన్న వెంటనే బస్సు, టిప్పర్ వాహనాలు మంటల్లో చిక్కుకుని పూర్తిగా దగ్ధమయ్యాయి. అగ్నిజ్వాలలు ఎగసిపడడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.తీవ్రంగా గాయపడిన వారిని ఒంగోలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. స్వల్ప గాయాలున్న వారికి మార్కాపురం జిల్లా ఆస్పత్రిలో వైద్యం కొనసాగుతోంది.

**అత్యవసర సిబ్బంది వేగవంతమైన స్పందన**

ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసులు కేవలం 10 నిమిషాల్లో ఘటన స్థలానికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టారు. ఇతర విభాగాలకు చెందిన సిబ్బంది కూడా తక్షణమే అక్కడికి చేరుకుని సహాయక చర్యల్లో పాల్గొన్నారు. గాయపడిన వారిని వేగంగా ఆస్పత్రులకు



తరలించడం ద్వారా ప్రాణాపాయం తగ్గించగలిగారు.

**కారణాలపై దర్యాప్తు**

ప్రమాదానికి గల కారణాలపై అధికారులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. బస్సుకు 2026 డిసెంబర్ వరకు చెల్లుబాటు అయ్యే లైసెన్స్, ఇన్సూరెన్స్ ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. నిబంధన పాటించకుండా బస్సులు నడపడం తోని ఈ ప్రమాదం చోటు చేస్తున్నట్టుగా తెలుస్తుంది. ఈ ప్రమాదంపై వేగవంతంగా సాగుతుందని అధికారులు తెలిపారు.

**ప్రధాని, సీఎం, మంత్రులు పలువురు నాయకులు దిగ్భ్రంతి...**

ఈ ఘటనపై దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, నారా లోకేశ్రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పలువురు మంత్రులు ఎమ్మెల్యేలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంత్రి అనిత ఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డీజీపీ హరీష్ గుప్తా, జిల్లా కలెక్టర్, ఎస్పీ తదితరులు కూడా అక్కడికి చేరుకుని పరిశీలించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.



# అంగన్వాడీలకు హాఫ్ డే

## తీవ్ర ఎండల దెబ్బకు ప్రభుత్వ కీలక నిర్ణయం



**పుల్లల చెరువు పెన్ పవర్ మార్చి 26**

రాష్ట్రాన్ని కమ్మేసిన తీవ్ర ఎండల నేపథ్యంలో చిన్నారుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో అంగన్వాడీ కేంద్రాలకు హాజరవుతున్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కీలక నిర్ణయం తీసుకుందని సిడిపిఓ డి. హేమలత భాస్కర్ తెలిపారు.ఈ మేరకు అంగన్వాడీ కేంద్రాల పనివేళల్లో తాత్కాలిక మార్పులు చేపట్టినట్లు ఆమె వెల్లడించారు.వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో చిన్నారులు ఎక్కువసేపు ఎండలో ఉండటం ఆరోగ్యపరంగా ప్రమాదకరమని గుర్తించిన ప్రభుత్వం, కేంద్రాల సమయాన్ని తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. తాజా ఆదేశాల ప్రకారం రాష్ట్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు ఇకపై ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే (హాఫ్‌డే) నిర్వహించాల్సి ఉంటుంది.ఈ మార్పులు తక్షణమే అమల్లోకి వచ్చి, మే 31,వరకు కొనసాగనున్నాయి. మధ్యాహ్నం వేళల్లో ఉష్ణోగ్రతలు తీవ్ర స్థాయికి చేరుకుంటున్నందున చిన్నారులను ఎక్కువసేపు బయట ఉంచకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు స్పష్టం చేస్తున్నారు.అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు వేడి భోజనం అందించిన వెంటనే ఇంటికి పంపాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎండల తీవ్రత కారణంగా హీట్ స్ట్రోక్, డీహైడ్రేషన్ వంటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నందున ఈ జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఇక అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులకు మాత్రం పనిలో ఎలాంటి సడలింపు ఉండదని స్పష్టం చేశారు.వారు తమ విధులను యథావిధిగా కొనసాగించాల్సి ఉంటుందని తెలిపారు.ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిస్థితులపై పర్యవేక్షణ కోసం ఇంటింటికీ వెళ్లి సేవలు అందించాలని సూచించారు. పోషకాహారం పంపిణీ, ఆరోగ్య సూచనలు, శిశు సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగించాలని ఆదేశించారు.ఈ మేరకు జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ అధికారులు, ఐసీడీఎస్ ప్రాజెక్టుల చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు పంపించినట్లు తెలిపారు. ఈ ఆదేశాలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు ఎక్కడైనా నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా పర్యవేక్షణ కట్టుదిట్టం చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్న తరుణంలో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తల్లిదండ్రులకు కొంత ఊరటనిచ్చేలా ఉందని భావిస్తున్నారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లో ఈ ఆదేశాలు పూర్తిస్థాయిలో అమలు కావాలంటే స్థానిక అధికారుల చురుకైన పర్యవేక్షణ అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. చిన్నారుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అన్ని స్థాయిల్లో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని హెచ్చరిస్తున్నారు.

# బాధితులకు న్యాయం చేస్తాం

## హోం మంత్రి అనిత



**మార్కాపురం పెన్ పవర్ మార్చి 26**

మండలం రాయవరం సమీపంలో గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి. అనిత వెల్లడించారు. గురువారం ఆమె డిజిపి హర్షి కుమార్ గుప్తా, రవాణా శాఖ మంత్రి ఎం. రాంప్రసాద్ రెడ్డి, కలెక్టర్ పి రాజబాబు, ఎస్పి హర్షవర్ధన్ రాజు లతో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా హోం మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఈ రోడ్డు ప్రమాదం దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆవేదన చెందారు. రోడ్డు ప్రమాదంలో 13 మంది మరణించారని, 28 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. మెరుగైన వైద్యం కోసం కొంతమందిని ఒంగోలు గుంటూరుకు తరలించామని తెలిపారు. ప్రమాద ఘటనపై విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఎం. రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బస్సు ప్రమాదాలపై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇటువంటి రోడ్డు ప్రమాదాలు జరగటం బాధాకరమన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై ప్రత్యేక నిఘా పెడతామన్నారు. త్వరలో ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చట్టాలు తీసుకొస్తామన్నారు. కలెక్టర్ పి. రాజబాబు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాలను ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామన్నారు. ఆస్పత్రిలో ఉన్న క్షతగాత్రులకు పూర్తిగా కోలుకొని ఇంటికి వెళ్లే వరకు అని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, మార్కాపురం కనిగిరి ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం తెదేపా ఇంచార్జి ఎరిక్షన్ బాబు, రవాణా శాఖ జిల్లా అధికారి సుశీల, డిఎస్పి నాగరాజు వీరి వెంట ఉన్నారు.

# ఏప్రిల్ 2 నుండి 5 వరకు నెమలిగుండ్ల రంగస్వామి బ్రహోత్సవాలు



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 26**

గిద్దలూరు నియోజకవర్గం రాచర్ల మండలం జె పి చెరువు సమీపంలో నలమల్ల కీకారణ్యం లో ఎత్తైనా కొండపై స్వయంభువు గా వెలసిన నెమలిగుండ్ల రంగస్వామి బ్రహోత్సవాలు ఏప్రిల్ 2 నుండి 5 వరకు కని వినరీతిలో నిర్వహిస్తున్నట్లు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. 2వతేది అంకురార్పణ , శేషవాహనం , హనుమంత వాహనాలపై దేవదేవుడు భక్తులకు దర్శనం మిస్తారని, 3వతేది నెమలిగుండ్ల రంగడి కళ్యాణం , గరుడసేవ కమణీయంగా నిర్వహిస్తారని తెలిపారు. 5న స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా నలమల్ల గిరుల్లో నిర్వహించటం జరుతుందని , నెమలిగుండం లో తెప్పోత్సవం జరుగుతుందని, ప్రాంత వాసులే కాక ఇతర రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు తరలి రానున్న నేపథ్యంలో భక్తులకు సకల ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.



## మార్కాపురం బస్సు ప్రమాదంపై పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 26**



రాయవరం సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంపై వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టిప్పర్- ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో బస్సులోని 13 మంది ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. మృతుల ఆత్మలకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని,ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.భవిష్యత్ లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.

## మార్కాపురం జిల్లా రాయవరం దగ్గరలో జరిగిన బస్సు ప్రమాదంపై, గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్సిపి ఇంచార్జ్ కె.పి.నాగార్జున రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 26**



మార్కాపురం మండలం రాయవరం సమీపంలో టిప్పర్ , ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో 13 ప్రయాణికులు సజీవ దహనం కావడం అత్యంత విషాదకరమని కె. పి. నాగార్జున రెడ్డి అన్నారు. ఈ దారుణ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ప్రమాదం అత్యంత విషాదకరమైందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన అన్ని విధాల సహాయం అందించాలని కోరారు. గాయపడిన వారిని సమీపంలోని మెరుగైన ఆసుపత్రులకు తరలించి, ప్రత్యేక వైద్య బృందాలతో చికిత్స అందించాలన్నారు. అలాగే, బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం ప్రకటించి, వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటన రాష్ట్రాన్ని కలిచివేసిందని, ఇలాంటి దుర్ఘటనలు ఇకపై జరగకుండా చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమని కె. పి. నాగార్జున రెడ్డి పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

## రాయవరం బస్సు ప్రమాదంపై గిద్దలూరు బిజెపి నాయకులు

### అప్పిశెట్టి ఉదయ్ శంకర్ తీవ్ర దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి




**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 26**

మార్కాపురం మండలం రాయవరం సమీపంలో రాత్రి జరిగిన ఘోర బస్సు ప్రమాదం పట్ల గిద్దలూరు భారతీయ జనతా పార్టీ నాయకులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ తీవ్ర దిగ్భ్రాంతిని, వ్యక్తం చేశారు. ఈ విచారకరమైన ఘటనలో 13మంది ప్రయాణికులు సజీవ దహనం కాగా, 22 మందికి గాయాలైనట్టుగా అధికారులు చెబుతున్న వార్త తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. "ఈ ఘోర ప్రమాదం మాటలకు అందని విషాదం. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాను" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబాల్లో నెలకొన్న తీరని లోటు పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించరు.

## రాష్ట్రస్థాయి యురేకా సైన్స్ ఎక్స్పో 2026 ఫలితాలలో

# గిద్దలూరు విద్యార్థుల విజయ దుందుభి

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 26**

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన యురేకా సైన్స్ ఎక్స్పో 2026 ఫలితాలలో అటు రాష్ట్రస్థాయిలోను ఇటు జిల్లా స్థాయిలోను గిద్దలూరు విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. పర్యావరణము- సుస్థిరాభివృద్ధి, సైన్స్ అండ్ టెక్నాలజీ, మూఢనమ్మకాలు- శాస్త్రీయ దృక్పథం మొదలైన వాటిపై 8,9,10 తరగతి చదివే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు సైన్స్ ప్రయోగాలు చేయండి. వీడియో తీయండి. విజేతలు కండి. అనే పిలుపుకు స్పందించి లో కాస్ట్ నో కాస్ట్ ప్రయోగాలలో అద్భుతమైన ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. సూర్య విద్యానికేతన్ చెందిన డి. సమీరా, జి రమ్యశ్రీ మూఢనమ్మకాలు శాస్త్రీయ దృక్పథం అనే అంశంలో రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. జిల్లా స్థాయిలో స్ప్రింగ్ బోర్డు స్కూల్ కు చెందిన ముప్పూరి సాయి హర్షిత "పర్యావరణం - సుస్థిరాభివృద్ధి" అనే అంశంలో ప్రకాశం జిల్లాలో ప్రథమ స్థానాన్ని సాధించారు. అరుణోదయ స్కూల్ కు చెందిన జెడ్. భూమిక, టి.ప్రీతి, కె. కార్తీక్, "సైన్స్ అండ్ టెక్నాలజీ"లో ప్రకాశం జిల్లాలో ద్వితీయ స్థానాన్ని పొందారు. "పర్యావరణము- సుస్థిరాభివృద్ధి" అనే అంశంలో అరుణోదయ స్కూల్ కు చెందిన సి.హెచ్. జశ్వీత, యు.జి. అలేఖ్య ప్రకాశం జిల్లాలో ద్వితీయ స్థానాన్ని సాధించారు. జన విజ్ఞాన వేదిక



రాష్ట్ర కార్యదర్శి పి.స్వరూప రెడ్డి మాట్లాడుతూ సైన్స్ యురేకా వంటి ప్రదర్శనలు విద్యార్థుల్లో సృజనాత్మకతను శాస్త్రీయ దృక్పథాన్ని వెలికితీయడానికి అద్భుతమైన వేదిక అన్నారు. 29 జిల్లాల నుండి వందలాదిమంది విద్యార్థు లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థులు విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా నిత్యజీవితంలో సమస్యలకు పరిష్కారాలను కనుగొనే స్థాయికి ఎదగాలన్నారు. ఒక ప్రయోగాన్ని సొంతంగా చేయడం వల్ల అందులోని భౌతిక రసాయనిక సూత్రాలపై వారికి లోతైన అవగాహన ఏర్పడుతుందన్నారు. జన విజ్ఞాన వేదిక గిద్దలూరు డివిజన్ నాయకుడు డి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు ఏదైనా విషయాన్ని ప్రశ్నించడం పరిశీలించడం మరియు విశ్లేషించడం వంటి నైపుణ్యాలను ప్రదర్శించడం వల్ల వారిలో శాస్త్రీయ దృక్పథం పెరుగుతుంది అన్నారు . సైన్సు యురేకా ఫలితాలు కేవలం మార్కులు బహుమతులకు సంబంధించిన కావని ఇవి దేశ భవిష్యత్తుకు పునాదులైన బాల శాస్త్రవేత్తల మేధస్సుకు నిదర్శనం అన్నారు. సూర్య విద్యానికేతన్ ప్రధానోపాధ్యాయులు డి.జి. బ్రహ్మానంద రెడ్డి, అరుణోదయ స్కూల్ ప్రధానోపాధ్యాయులు జింకా చంద్రశేఖర్, స్ప్రింగ్ బోర్డ్ అకాడమీ ప్రిన్సిపాల్ జె. శ్వేత మాట్లాడుతూ విద్యార్థి అభివృద్ధే పాఠశాల అభివృద్ధి అని రాష్ట్రస్థాయిలోనూ జిల్లా స్థాయిలోనూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి విజేతలను జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్. లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్, యురేకా సైన్స్ ఎక్స్పో టెక్నికల్ బాధ్యులు జి మహేష్, రాష్ట్ర విద్య సబ్ కమిటీ కన్వీనర్ గొంటి గిరిధర్ న్యాయ నిర్ణేతలు ఎమ్.ఎస్. యుగంధర్ బాబు, ఎస్కే జిలాని భాష రాష్ట్ర సోషల్ మీడియా బాధ్యులు సిహెచ్ జయప్రకాష్, శోభన్, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు యు. వెంకట్రావ్ జి.శ్రీనివాస రెడ్డి, ఎం. శ్రీనివాసులు, ఎ.విశ్వరూపాచారి, కె. రాజా ,పి అల్లూరయ్య, బి ఈశ్వర్ కుమార్ అభినందనలు తెలిపారు.

## మార్కాపురం బస్సు ప్రమాదంపై గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాం

### బాధితులకు అండగా ఉంటామని భరోసాబి

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 26**



మార్కాపురం మండలం రాయవరం సమీపంలోబి నిన్న రాత్రి జరిగిన ఘోర బస్సు ప్రమాదం పట్ల గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని, వ్యక్తం చేశారు. ఈవిచారకరమైన ఘటనలో 13 మంది ప్రయాణికులు సజీవ దహనం కావడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన పేర్కొన్నారు .ప్రమాద వార్త తెలిసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే , మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. "ఈ ఘోర ప్రమాదం మాటలకు అందని విషాదమన్నారు ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాను" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబాల్లో నెలకొన్న తీరని లోటు పట్ల ఆయన ప్రగాఢ విచారం వ్యక్తం చేస్తూ, వారి బాధలో తాను కూడా భాగస్వామినని తెలిపారు. క్షతగాత్రులకు అండగా ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే గారు ఆకాంక్షించారు. క్షతగాత్రులకు మెరుగైన, నాణ్యమైన వైద్యం అందేలా చూడాలని సంబంధిత అధికారులను కోరారు. బాధితులకు , వారి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ఎటువంటి ఆందోళన చెందవద్దని ఆయన భరోసా ఇచ్చారు. ప్రజల కష్టాల్లో నిరంతరం తోడుండే ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఈ విపత్కర సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలిచి తన మానవత్వాన్ని చాటుకున్నారు.

## రైతులకు ఆత్మ ప్రాజెక్టు ఆధ్వర్యంలో

# క్షేత్ర దర్శం ద్వారా అవగాహన

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 26**



గిద్దలూరు సబ్ డివిజన్ పరిధిలోని గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మరియు బెస్తవారిపేట మండలాలకి సంబందించిన రైతులను ఆత్మ ప్రాజెక్టు ఆధ్వర్యంలో క్షేత్ర సందర్శనకి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ, నంద్యాల కి తీసుకొని వెళ్లడం జరిగింది. అక్కడ విత్తన ప్రాసెసింగ్ యూనిట్ లో విత్తనాలు శుభ్రం చేసి నాణ్యమైన విత్తనాలు తయారు చేయడం, పంట కోత అనంతరం విత్తనాలు నిల్వ, జొన్న, పొద్దుతిరుగుడు, పత్తి పంట క్షేత్ర పర్యటన, వివిధ పంట లో మేలైన విత్తన రకాలు, ఎరువులు యాజమాన్యం, చీడపీడలు మరియు వాటి నివారణ చర్యలు, వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు మొదలైన వాటిగురించి వివరించారని సహాయ వ్యవసాయ సంచాలకులు గిద్దలూరు కె. రాజశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమం లో అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా.జాన్సన్, శాస్త్రవేత్తలు డా.రమాదేవి, డా.మల్లేశ్వర రెడ్డి, డా.శివరామ కృష్ణ,డా. అరుణ్ కుమార్,డా. కిరణ్మయి,మండల వ్యవసాయాదికారి గిద్దలూరు విజయ భాస్కర్ రెడ్డి, ఆత్మ సిబ్బంది వాణి, గ్రామ వ్యవసాయ సహాయకులు , రైతులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే కదిరి



**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 26**

జిల్లా లోని రాయవరం సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంపై కనిగిరి మాజీ శాసన సభ్యులు కదిరి బాబు రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టిప్పర్-ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో బస్సు లోని పలువురు ప్రయా ణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. మృతుల ఆత్మలకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని,ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని,ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.భవిష్యత్ లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.

## భారత్ శక్తి ఏమిటో ప్రపంచానికి పరిచయం చేసిన మోదీ

### బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి

**పెద్ద దోర్నాల పెన్ పవర్ మార్చి 26**



గుజరాత్ అభివృద్ధి మోడల్ను దేశానికి, దేశ అభివృద్ధిని, భారత్ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి పరిచయం చేసి భారత దేశాన్ని విశ్వగురు స్థాయికి చేర్చిన ఘనత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారికే దక్కిందని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమైన ఆయన పాలన, దేశ ప్రధానిగా మరింత ప్రభావవంతంగా కొనసాగుతూ అభివృద్ధి, పారదర్శకత, ప్రజా సంక్షేమం అనే మూడు స్థంభాలపై దేశాన్ని ముందుకు నడిపిందన్నారు. ఏకధాటిగా 24 సంవత్సరాలపాటు ఒక ప్రభుత్వాధినేతగా కొనసాగడం మోదీ గారి నాయకత్వ సామర్థ్యానికి నిదర్శనమని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ నిరంతరం సేవలందించడం ఆయనకే సాధ్యమైందని కొనియాడారు. గుజరాత్‌లో పరిశ్రమలు, మౌలిక వసతులు, పెట్టుబడులను ఆకర్షించిన విధానాలు దేశవ్యాప్తంగా అమలు కావడంతో భారత్ ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదుగుతోందని తెలిపారు. మోదీ గారి దూరదృష్టి, కఠిన నిర్ణయాలు, అవినీతి రహిత పాలన వల్ల దేశం అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్తోందని అన్నారు. అంతర్జాతీయ వేదికలపై భారత ప్రతిష్టను మరింతగా పెంచారని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం తీసుకొచ్చిన పథకాలు సామాన్యుడి జీవితంలో మార్పు తీసుకువచ్చాయని, భారతదేశాన్ని శక్తివంతమైన, స్వావలంబన దేశంగా తీర్చిదిద్దడంలో ఆయన పాత్ర అపూర్వమని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు.

# క్రీడాకారులకు, క్రీడా అభిమానులకు ఉచిత భోజన సదుపాయం

## పోతంశెట్టి రాకేష్, లింగం బ్రదర్స్



**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 26**

శ్రీరామనవమి, అంకాలమ్మ పోలేరమ్మ తల్లి గ్రామ దేవతల తిరునాళ్లను పురస్కరించుకొని మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి ఆర్.సి.సి. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న సందర్భంగా క్రీడా పోటీలలో పాల్గొనే క్రీడాకారులు మరియు వీక్షించడానికి విచ్చేసే క్రీడాభిమానుల కోసం ఉచిత భోజన సదుపాయాన్ని పిడుగు రామాంజయ్య జ్ఞాపకార్థం మనుమడు పోతంశెట్టి రాకేష్ మరియు సీనియర్ క్రికెట్ ప్లేయర్ లింగం కొండయ్య జ్ఞాపకార్థం కుమారులు దినేష్ మహేష్ ఏర్పాటు చేసినట్లు క్రికెట్ కమిటీ సభ్యులు తెలిపారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామ క్రీడాభిమానుల కోసం ఇంత గొప్ప దాతృత్వంతో ముందుకు వచ్చిన రాకేష్, దినేష్, మహేష్ లను ప్రశంసించారు. గ్రామ స్థాయిలో క్రీడలకు ఇలాంటి అండదండలు లభించడం ఎంతో ఆనందకరమని, దాతల సేవాభావంతో గ్రామ యువత ముందుండి భోజనం తాగునీటి సదుపాయాలను ప్రత్యేక ఏర్పాట్లు చేసి పర్యవేక్షించడం యువతను అభినందించారు క్రికెట్ మ్యాచ్ లను తిలకించేందుకు వస్తున్న వివిధ గ్రామాల అభిమానులకు ఈ ఉచిత భోజన సదుపాయం మరింత ఉపయోగకరంగా నిలిచిందని అన్నారు గ్రామ అభివృద్ధి, క్రీడల ప్రోత్సాహానికి దాతల సహకారం చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. తిరునాళ్ల సందడి క్రికెట్ పోటీలు అభిమానుల హర్ష ధ్వనులతో క్రికెట్ మైదానం పండుగ వాతావరణన్ని తలపించింది ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

